
**అడల్ట్స్ ఓన్లీ!**



# ఓ మగాడి కథ

## పేరూరు బాలసుబ్రమణ్యం

''హలో శ్రీవారు, ఒక్కరోజే కదండీ! రేపు ఉదయానికి మీ ముందుంటాగా!'' అని భర్త సారథిని బుజ్జగించింది ప్రియ.

సారథి భార్యకు బదులివ్వక మౌనంగా నిలబడ్డాడు.

''సార్! లంచ్‌బాక్స్‌లో మధ్యాహ్నానికి భోజనం పెట్టా. ఇక రాత్రి భోజనమే కదా! ఎదురింటి అక్కయ్య వైదేహిని కాకాపట్టా. సరే నంది.''

''ఏమిటి? రాత్రికి నాకు వైదేహి డిన్నరిస్తుందా?'' నమ్మాలా వద్దా అనే మీమాంసతో అడిగాడు సారథి.

''అవునండీ! నేనా రాత్రికి రాను. మీకా వంట చేత కాదు. హోటల్ తిండి తింటే మీ ఆరోగ్యం చెడిపోతుందని వైదేహి అక్కకు చెప్పా. తనూ ఎలాగో ఒంటరిదే కాబట్టి తన తోపాటు మీకూ చేస్తానంది.''

ఆ మాట వినేసిరకి సారథి ముఖం తవుజండ్ వాట్స్ బల్బులా వెలిగిపోయింది. స్నేహితురాలి ఆరోగ్యం బాగులేదని తెలిసి చూడటానికి వెళుతున్న ప్రియను బస్సెక్కించి అటే ఆఫీసుకెళ్ళాడు సారథి. సాయంత్రం ఇంటికొచ్చి స్నానం చేసి బెడ్‌రూమ్‌లోకెళ్ళి పడుకుని కళ్ళు మూసుకుని వైదేహి అందాల్ని గుర్తుచేసుకోవడం మొదలుపెట్టాడు.

వైదేహి మేలిమి బంగారు ఛాయతో మెరిసిపోతూ, తాకితే నెత్తురొలుకుతుందా అనేంత సున్నితంగా వుంటుంది. ఆమె పొడవుగా వుంటుంది. కేశ సంపద కూడా నీకంటే నేనేమీ తక్కువ కాదు అంటూ ఆమె పిరుదులపై పడి అటూ ఇటూ కదులుతూ వుంటే తలలో నుంచి నల్ల త్రాచు వేలాడినట్లుంటుంది. ఆమె నేత్రాల కదలికలే భరత నాట్య నిలయాలు. చూడ చక్కనైన నాసిక. కమలాఫలం తొనల్లాంటి పెదవులు. ఆ పెదవుల చాటున అందమైన పలువరుస. గులాబీల వంటి చెక్కిళ్ళపై అందమైన సొట్టలు ఆమె చిర్నవ్వుకు మరింత అందాన్నిస్తున్నాయి.

ఆమె వక్షద్వయం, నడుము, పలుచని పమిట చాటు దాగిన లోతైన నాభి. కవి సార్వభౌముని కళ్ళల్లో పడివుంటే ఆయన మరో అధ్యాయం సృష్టించి వుండేవాడు. ఆయనకు ఆ అవకాశం దొరకలేదు.

సారథి మాత్రం వైదేహి అందాలను ఊహలలోనే ఆస్వాదిస్తూ తనని డిన్నర్‌కు పిలుస్తుందని ఎదురు చూస్తున్నాడు.

వైదేహి సారథితో బెట్ కాసిన నెల టైమ్ రేపటికి పూర్తవుతుంది. అందువలన అతనికి కొంచెం అనుమానం కలిగి ఆలోచనలో పడ్డాడు.

ఏంటీ వైదేహి ప్రవర్తన, నన్ను ఫూల్‌ను చేసి ఓడించక పోగా నాకే డిన్నరిస్తుందా? ఇందులో ఏదైనా తిరకాసు వుందేమో? ఆ! ఏం తిరకాసులే ఒంటరి ఆడది. మొగుడేమో సంపాదనంటూ గల్ఫ్ కంట్రీస్‌పై పడి సంవత్సర

మైంది. ఇంకా రెండు సంవత్సరాల వరకు రాడు. అంతవరకు వైదేహి తన శరీరాన్ని పస్తుపెట్టి నిగ్రహించుకోగలదా? అందుకే కాబోలు పందెం కాసినట్లు నాకు దగ్గరవ్వాలని ప్రయత్నిస్తూంది. అంటే వైదేహి కావాలనే ఓడిపోయి పందెం ప్రకారం నాకోర్కె తీరుస్తుందేమో! కాదు తన కోర్కె నాద్వారా తీర్చుకుంటుంది. ఎలాగైతేనేం ఎప్పటినుంచో వైదేహి అందానికి దాసులై ఆమె అనుగ్రహం కోసం తెగ ఆరాటపడినవారిలో మొదటి వాడిని నేనే కదా! కాబట్టి వైదేహిని అంత చులకన చేసి పారేయడం భావ్యం కాదు అనుకుని డోర్ వైపు చూసాడు సారథి. వైదేహి వస్తుందేమో అనుకుని. కాని రాలేదు.

★★★

సారథి ఉదయం నిద్రలేచిన మొదలు రాత్రి పడుకొనే వరకు ఎదురింటిలో కాపురం వున్న వైదేహిని తన వాడి వేడి చూపులతో తెగ చూసేవాడు.

వైదేహి భర్త గల్ఫ్ వెళ్ళిన తర్వాత చూడటం మరీ ఎక్కువై సైగలు దాకా వచ్చింది.

వైదేహి, సారథి భార్య ప్రియతో మాట్లాడటానికి వచ్చినపుడల్లా అతను డబుల్ మీనింగ్ డైలాగులు దంచేవాడు.

సారథి మాటలలోని సారాంశం ప్రియకు అర్థంకాకపోయినా వైదేహి మనసును గాయపర్చేవి.

వైదేహి వారింటికి పోకూడదనే నిర్ణయానికి వచ్చి మూడురోజులు అమలుచేసింది కూడా.

నాలుగవరోజు ప్రియ వైదేహి ఇంటికెళ్ళి ''అక్కా నేనేం పాపం చేసానని మా ఇంటికి రావడం మానేసావ్. నేను నీ సొంత చెల్లెల్ని కాదనే కదా! చూడక్కా నువ్వు మా ఇంటికి రావడం మానేసావో నన్ను పరాయిదానికింద లెక్కేసినట్లే. వస్తా'' అనేసి వెళ్ళిపోయింది.

వైదేహి ఇరకాటంలో పడింది.

ప్రియకు విషయం ఎలా చెప్పాలో, ఏమి చెప్పాలో అర్థం కాలేదు.

ఒకరోజు ప్రియకు తెలియకుండా సారథి మనసులోని మాటను అడిగింది. అతను తన కోర్కెను బయటపెట్టాడు. వైదేహి కాసేపు ఆలోచనలో పడి ఒక నిర్ణయానికి వచ్చింది.

''ఇవాళ మార్చి ఒకటి కదా! ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు- అంటే- ఈ నెలరోజుల్లో మిమ్మల్ని నేను ఏప్రిల్ ఫూల్ చేస్తా. మీరు ఈ ముప్ఫయ్ రోజుల్లో ఫూల్ కాకుండా వుంటే మీ కోర్కె తీర్చేందుకు నేను సిద్ధమే. ఒకవేళ మీరు ఓడిపోతే జీవితంలో మరో స్త్రీ వైపు కన్నెత్తి చూడకూడదు ఓకే!'' అంది వైదేహి.

''నెలరోజులు, అంతే కదా! పందానికి నేను ఓకే'' ఒప్పుకున్నాడు సారథి.

ఆరోజు నుండి వైదేహి విషయంలో సారథి చాలా జాగ్రత్తగా వుంటున్నాడు. ముప్పైరోజులు పూర్తయింది. ఇంకా ఒక్కరోజు మిగిలివుంది.

★★★

సారథి వైదేహి కోసం గుమ్మం వైపు చూసాడు. ఫ్లాష్ వెలిగితే కళ్ళనెలా మూసుకుంటారో అలా క్షణంపాటు కళ్ళార్పి మళ్ళీ చూసాడు సారథి.

తెల్లచీర, తెల్ల రవికెతో శ్వేతమేఘంలా గుమ్మం ముందు నిలబడి వుంది వైదేహి. సారథి ఆమెను కన్నార్పకుండా చూస్తూనే వున్నాడు.

''సారథిగారూ! కారియర్ తెచ్చా. భోజనం చేద్దురు పదండి''

ఆ మాటలు వినగానే, భోజనం సరాసరి ఇక్కడికే తెచ్చేసిందే అనుకుని డైనింగ్ టేబుల్ వద్దకెళ్ళి కూర్చున్నాడు.

వైదేహి కారియర్ ఓపెన్ చేసి అన్నీ వడ్డించింది.

''నీకెందుకింత శ్రమ. నన్ను ఫూల్ చేయలేక ఓడిపోతానని తెలిసి కాకా పడుతున్నావా? అదేం కుదరదు'' తింటూనే అన్నాడు సారథి.

''అదేం లేదులెండి. అయినా గెలుపు ఓటములు మన చేతుల్లో ఉంటాయంటారా!'' గోముగా అంది వైదేహి.

''వైదేహీ! ఒక విషయం చెప్పనా!''

''చెప్పండి''

''రేపే ఏప్రిల్ ఫస్ట్. మన పందెం రేపటికి పూర్తవుతుంది. గెలుపు కూడా నాదే! అందుకని...!''

''ఆగిపోయారేం చెప్పండి'' ప్రోత్సహించింది వైదేహి.

''నీకు ఓటమి ఎలాగూ తప్పదు. నాకోర్కె తీర్చడమూ

## A జోక్స్

### పరిష్కారం

''మావారికి నిద్రలో నడిచే అలవాటుంది గీతా! మధ్యరాత్రిలో లేచి పక్కింటి కెళ్ళిపోతుంటారు'' బాధగా అంది భానుమతి.

''మావారికీ అలాంటి అలవాటే వుందే'' అంది అవంతి.

''అయితే ఒకపని చేద్దాం. మనిద్దరం పక్కపక్క ఇళ్ళల్లో చేరి మొగుళ్లను మార్చుకుందాం'' ఠక్కున అంది భానుమతి.

-సుజీవన (వారాశిగూడ)

### నన్ను చూడు...

చాన్నాళ్ళ తర్వాత అనుకోకుండా కలిసిన స్నేహితురాల్ని పలకరించింది సంతానలక్ష్మి. ''ఏంటి గీతా మరీ అంతగా చిక్కిపోయావ్?''

''పెళ్లై అయిదేళ్లవుతున్నా పిల్లలు పుట్టలేదన్న దిగులు''

''కొన్ని విషయాల్లో గుడ్డిగా భర్తనే నమ్ముకుంటే పనులు జరగవే. నన్ను చూడు...''

''...?!!!''

- మైక్ (సికింద్రాబాద్)

## కండోమ్స్ ఆవిర్భావం

హిస్టరీ ఆఫ్ కండోమ్స్ పుస్తకం ప్రకారం మగవారు తమ సెక్స్ ఆర్గాన్స్ కవర్ చేసుకోవడమనేది మూడువేల సంవత్సరాల క్రితం ఆరంభమైంది.

ఈజిప్షియన్స్ 1350-1220 బి.సి ప్రాంతంలో మొలచుట్టూ ఆకులు కట్టుకునేవారు.

200-100 ఎ.డి. దక్షిణ ఫ్రాన్స్‌లోని గుహలలో లభ్యమైన చిత్రాలు కండోమ్స్‌ను అప్పటివారు ఉపయోగించినట్టు తెలుస్తోంది.

ఇటాలియన్ అటానమిస్ట్ గేబ్రియల్ ఫెల్లోఫియస్ (ఈయన పేరుతోనే ఫెల్లోఫియన్ ట్యూబ్స్ అన్న పేరు వచ్చింది) పెనిస్ ఆకారంలో ఉండే కండోమ్‌ను కనుగొనడమేకాక దాదాపు పదకొండు వందలమంది పైన క్లినికల్ టెస్ట్‌లు కూడా జరిపాడు.




కండోమ్ అనే పేరు కండోన్ అనే డాక్టర్ పేరుమీద వచ్చింది. ఈ పదం 17వ శతాబ్దంలో రెండవ కింగ్ ఛార్లెస్ కాలంలో కనుగొనబడింది. కండోన్ అనే డాక్టర్ ఒక ప్రొటెక్టివ్ షీల్ లాంటిది కనుగొని రాజుకు బహూకరించినట్టు, ఛార్లెస్-2 సంతుష్టుడై ఆ డాక్టర్ పేరుమీద దానిని కండోమ్‌గా వ్యవహరించినట్టు చెప్తారు. ఇది కండోస్ అనే లాటిన్ పదం నుండి వచ్చింది. కండోస్ అంటే రెసెప్టికల్ లేదా తనలో పట్టునట్టిది అని అర్థం.

18వ శతాబ్దం వచ్చేసరికి కండోమ్స్‌ను జంతు ప్రేగులతో తయారుచేయడం ఆరంభించారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కాసనోవ కండోమ్స్‌ను ఉపయోగించినట్టు 'రైడింగ్ కోట్' అనే నిక్‌నేమ్‌తో వ్యవహరించినట్టు చెప్తారు.

19వ శతాబ్దంలో జపాన్ సాంకేతిక నైపుణ్యం ప్రదర్శించడం ఆరంభమైంది. వీరు రెండురకాల కండోమ్స్‌ను తయారుచేసారు. 'కవగాటా' అనే పేరుతో పలుచటి తోలుతో తయారుచేసారు. కబుటోగటా తాబేలు షెల్‌తో తయారుచేసేవారు.

రబ్బర్‌ను కనుగొన్నాక కండోమ్స్‌ను రబ్బరుతో తయారుచేయడం మొదలుపెట్టారు. 1930 నుంచి కండోమ్స్ తయారీకి లేటెక్స్ రబ్బర్‌ను ఉపయోగిస్తున్నారు.

- శివ




తప్పదు. ఈ రాత్రే అయితే ఇంట్లో ప్రియ కూడా లేదు'' అంటూ నసిగాడు సారథి.

వైదేహి నుండి మౌనమే సమాధానం.

''మౌనం అంగీకారమేనా'' భోజనం పూర్తి చేసి, కడిగిన చేతిని నాప్‌కిన్‌తో తుడుచుకుంటూ అడిగాడు సారథి.

వైదేహి డైనింగ్ టేబుల్ క్లీన్ చేసి కారియర్ సర్దుకుంటూ తలవంచుకుని ''అంగీకారమే అనాలంటే ఒక కండిషన్'' అంది.

''చెప్పండి'' ఆతృతగా అడిగాడు.

''మనము ఎప్పుడూ ఎదురెదురుగా ఉండాల్సినవాళ్ళం. ఇలాంటి సంబంధాలు సంతోషంగా మొదలయి చాలా కాలం దాగక విషాదంగా ముగుస్తాయి, అందుకనే ఈ షరతు'' అంది.

''షరతు లేమిటో చెప్పండి''

''ఇంటికి వెళ్ళి తాళాలు వేసుకుని వస్తాను'' అని కారియర్ తీసుకుని వెళ్ళింది.

సారథి బెడ్‌రూమ్‌లోనికెళ్ళి శాండిల్‌వుడ్ ఫెర్ఫ్యూమ్‌ను గదంతా స్ప్రే చేసి, ఒంటికి సెంట్ పట్టించి, ''ఏమిటబ్బా! ఆ షరతు'' అనే ఆలోచనలో పడ్డాడు.

రాత్రి పదయింది.

బెడ్‌పై పడుకుని పిల్లోను కౌగలించుకుని కిటికీలో నుండి రోడ్డుకు అవతల వున్న వైదేహి ఇంటివైపే చూస్తున్నాడు.

వైదేహి ఇంటికి తాళం వేసి, తాళాల గుత్తిని బొడ్లో పెట్టుకుని బయటకు వచ్చి కాంపౌండ్ గేట్ క్లోస్ చేసి, రోడ్డు దాటి సారథి ఇంట్లోకి అడుగుపెట్టింది.

సారథి ఆనందానికి అవధులు లేవు.

వైదేహి బెడ్‌రూమ్ గడప వద్దకు వచ్చి మౌనంగా నిలబడింది.

''అక్కడే నిలడ్డావే! రా!'' స్వాగతం పలికాడు.

''షరతూ..?'' అంది.

''చెప్పండి''

''మీతో నేను వేసిన ఏప్రిల్ ఫూల్ పందెం ఇద్దరం ఇంతటితో మర్చిపోదాం. ఇక షరతు విషయానికి వస్తే- ఇదివరకే చెప్పానుగా, ఈ అక్రమ సంబంధాలు ఎక్కువకాలం దాగవని. అప్పుడు కాపురాలు కూలిపోతాయి. జీవితాలు బలైపోతాయి. అందుకే మన సంబంధం ఈ రాత్రే''

''అంటే''

''ఈ రాత్రంతా నా అందంతో నీ కోర్కె తీర్చుకో. దాన్ని నీ మదిలో నింపులో. నేనూ అంతే. మళ్ళీ మనం బతికున్నంత కాలం స్నేహితులుగానే వుండిపోదాం. ఈ షరతుకు ఒప్పుకుంటే మీ పక్కలోనికి రావడానికి నాకు అభ్యంతరం లేదు.''

''సంతోషంగా ఒప్పుకుంటాను. మీ అందాన్ని ఆసాంతం దోచుకోవడానికి ఒక రాత్రి చాలు. నా జీవితానికి ఈ వరమూ చాలు.''

''ఈ రాత్రి దాటాక లొంగాను కదా అని మళ్ళీ ఇలాంటి ప్రయత్నాలు చేస్తే మాత్రం, నా చావుకు మీరే కారణమని రాసిపెట్టి మరీ ఆత్మహత్య చేసుకుంటాను.''

''ఛీ! నేనేమంత మాట తప్పే నీచుడ్ని కాదులెండి. నాకు మీరు కరుణించి, వరమిచ్చిన ఈ రాత్రే చాలు.''

''నాకు మీమీద ఆ నమ్మకం వుంది. కాబట్టే ఈ రాత్రి మీ కౌగలిలో..!'' అని మిగిలిన వాక్యం పూర్తిచేయక గుమ్మం వద్దే సిగ్గుతో తలవంచుకుంది.

ఇక మీ శృంగార కార్యకలాపాలను చూసే అవకాశం మాకు మాత్రం లేనపుడు మాలోవున్న శక్తిని నింపుకుని వెలిగే బల్బులకు మాత్రం ఎందుకు ఇవ్వాలి అనుకున్న కరెంటు తీగలు తమలోని సప్లయ్‌ని ఆపేసాయి.

సారథి చీకట్లోనే లేచొచ్చి గడప వద్దనున్న వైదేహిని తన చేతులలోనికి తీసుకుని బెడ్‌పై పడుకోబెట్టాడు.

ఎంతోకాలం నుండి మనసును తొలిచేస్తున్న వైదేహి తన బెడ్‌పై వాలేటప్పటికి సారథి ఆమెపై అమాంతంగా వాలిపోయాడు. అతను నడుము నుండి కిందికి దిగాలో, పైకి ఎగబ్రాకాలో అర్థంకాక సతమతమవుతున్నాడు. అతని పరిస్థితిని అర్థం చేసుకున్న ఆమె అతని మెడలో తన చేతుల హారం వేసి పైకి లాక్కుంది.

అతను ఇక ఆమె ఒంపుసొంపులతో ఆడుకోసాగాడు. ఆమె అతని పట్టు విడుపులకు అడ్డు చెప్పడం లేదు. అతను ఆమె అందాలను ఆసాంతం దోచేసుకోవాలని ప్రయత్నిస్తూనే వున్నాడు. అతనితో అన్నివిధాలా ఆమె సహకరిస్తూ, ఉత్సాహపరుస్తూ అతను కలలు కంటున్న రసిక సామ్రాజ్యాన్ని గెలిపించడానికి ద్వారాలు తెరచింది.

అతను ఆమెలోని లాలిత్యాన్ని, సౌందర్యాన్ని, శృంగారాన్ని, మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ రాత్రంతా వాత్సాయనుడి సూత్రాలకు రూపమిచ్చాడు.

★★★

ఉదయం ఎనిమిదయింది.

సారథి బెడ్‌పైనుంచి ఒళ్ళు విరుచుకుంటూ లేచి కూర్చుని, కిటికీలోనుండి వైదేహి ఇంటివైపు చూసాడు. గడప మీద కూర్చుని వున్న వైదేహి సారథిని చూసి తలవంచుకుని లోనికి వెళ్ళిపోయింది.

సారథి విజయ దరహాసంతో లేచి హాలులోనికి వచ్చాడు.

సారథి భార్య ప్రియ ''గుడ్‌మార్నింగ్ సార్'' అంటూ వంట గదిలో నుండి కాఫీ కప్పుతో ఎదురొచ్చింది.

సారథికి ఆశ్చర్యం వేసి ''నువ్వెప్పుడొచ్చావేయ్'' అన్నాడు.

''ఉదయాన ఆరుగంటలకు వచ్చాను సార్! తమరేంటి ఎప్పుడూ లేంది తొమ్మిది అవుతుంటే ఇప్పుడు నిద్ర లేస్తున్నారు. రాత్రంతా ఏ రాచకార్యం వెగలబెడుతున్నట్లో''

సారథి గుండెల్లో గుమ్మడికాయ పడ్డట్టయింది.

''అదీ..అది..ఆ! ఆఫీసులో ఒక అమ్మాయి లీవులో వుంది. ఆ అమ్మాయికి సంబంధించిన ఫైళ్ళు కొన్ని పెండింగ్ వుంటే వాటిని చూసేసరికి బాగా రాత్రయిందోయ్''

''అలాగా ఒక మహిళకు సహాయం చేసారన్నమాట! అయితే పరవాలేదు'' మెచ్చుకుంది ప్రియ.

బతికి బయటపడ్డాను అనుకుని రెడీ అయి ఆఫీసుకు వెళ్ళిపోయాడు సారథి. మనసు పనిమీద లగ్నం కాలేదు. వైదేహితో రాత్రి గడిపిన అనుభవాలు తెరలు తెరలుగా కళ్ళ ముందే కదులుతున్నాయి. ఆనందంగా తనలో తనే నవ్వుకున్నాడు. అయితే అదే సమయాన ఇంటి వద్ద ప్రియ, వైదేహిల సంభాషణ వింటే సారథి ఆనందం ఏమవుతుందో పాపం!

★★★

''అక్కా! రాత్రి మా ఆయన నువ్వే అనుకుని నన్ను ఎక్కడెక్కడో ఏదేదో చేస్తుంటే, నాకు మొదటిరాత్రి కంటే వందరెట్లు ఎక్కువ అనుభవం, ఆనందం దక్కాయనుకో'' వైదేహితో అన్నది ప్రియ.

''మీ ఆయనకేం తెలుసు రాత్రి కరెంట్ ఆపుచేసింది మనమేనని. ఆ చీకట్లో గుమ్మం వద్దనుండి తీసుకెళ్ళింది- నన్ను కాదు నిన్ను అనే విషయం'' అంది వైదేహి.

''అక్కా! రాత్రి మధ్యమధ్యలో మాట్లాడించినపుడు నీ గొంతుతో మాట్లాడేందుకు తలప్రాణం తోకకు వచ్చిందనుకో''

''ప్రియా! ఈ విషయం ప్రాణం పోయినా బయటకు చెప్పుకోకు. ఎందుకంటే నీ భర్త నన్ను అనుభవించాడనే భ్రమలో వున్నాడు. నీ భర్తేకాదు- మగాళ్ళకు అందితే పుల్లన, అందనిది తియ్యన అనుకుంటారు. కాబట్టి నాకు మాటిచ్చిన ప్రకారం నీ భర్త నా జోలికి రాడు. ఇక ఏ ఆడదాన్ని కూడా ఆశించడు. మీ కాపురం కలకాలం సుఖసంతోషాలతో వుండాలంటే ఎప్పటికీ ఈ రహస్యాన్ని బయటపెట్టకు'' అంది వైదేహి.

''నా కాపురం కోసం ఇంత సాహసం చేసావే! ఈ రహస్యాన్ని ఎలా బయటపెడతానక్కా!'' అని ప్రేమగా వైదేహిని కౌగిలించుకుంది ప్రియ.

★